# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 96 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | గురువారం | 3-7-2025 | వెల : .రూ. 5.00



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.




## రష్యాతో వాణిజ్యాన్ని సహించం

- అలా అయితే 500 శాతం సుంకాలు తప్పవు
- అమెరికా మరో మెలిక

వాషింగ్టన్, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రష్యా తో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తే భారత్, చైనా లపై 500 శాతం సుంకాలు విధిస్తామని అమెరికా హెచ్చరించింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతుతో యూఎస్ సెనేట్‌లో దీనిపై బిల్లు తెస్తామని తెలిపింది. రిపబ్లికన్ సెనేటర్ లిండ్సే గ్రాహం ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ మేరకు వ్యాఖ్యానించారు. భారత్‌తో త్వరలోనే వాణిజ్య ఒప్పందం కుదరనుందని అమెరికా అధ్యక్షుడు

-మిగతా 2 లో




## కార్పొరేట్ స్థాయిలో సర్కారు వైద్యం

### హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్ అభివృద్ధి

- తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నాం
- కార్పోరేట్ ఆస్పత్రులతో పోటీగా ప్రభుత్వాసుపత్రులు
- బంజరాహిల్స్‌లో ఎఐజి ఆస్పత్రిని ప్రారంభించిన సీఎం
- నాగేశ్వర్ వైద్య సేవలను అభినందించిన సీఎం రేవంత్

హైదరాబాద్ జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తామని స్పష్టంచేశారు .ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థపోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ రోజులు వచ్చాయన్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్

-మిగతా 2 లో



## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

### ప్రమాదంలో 40 మంది మృతి..33మందికి గాయాలు

**అన్ని బీమా క్లెయిమ్‌లు అందిస్తాం**


- క్షతగాత్రుల వైద్య ఖర్చుల బాధ్యత మాదే
- ప్రభుత్వ దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తాం
- కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటన

సంగారెడ్డి, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
పాశమైలారంలో జరిగిన ప్రమాదంపై సిగాచీ కంపెనీ స్పందించింది. పరిశ్రమలో పేలుడు కారణంగా 40 మంది మృతి చెందారని, మరో 33 మంది గాయపడినట్లు పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ప్రమాదంలో గాయపడిన వారికి పూర్తి వైద్యం అందిస్తామని, అన్ని బీమా క్లెయిమ్ ఇస్తామని స్పష్టం చేసింది. బాధిత కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని సిగాచీ కంపెనీ హామీ ఇచ్చింది. ఈ మేరకు సిగాచీ తరఫున



కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ప్రమాదంలో 40 మంది మృతి చెందారు. 33 మందికి గాయాలయ్యాయి. మృతుల కుటుంబాలకు

-మిగతా 2 లో



## చేనేత కార్మికుల రుణమాఫీకి 33 కోట్లు

- 5691 మంది చేనేత కార్మికులకు లబ్ధి
- పరిపాలన అనుమతులు జారీచేసినట్లు మంత్రి తుమ్మల వెల్లడి

హైదరాబాద్, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్),
ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు, చేనేత కార్మికులకు లక్ష వరకు రుణమాఫీ కోసం రూ. 33 కోట్లకు పరిపాలన అనుమతులు జారీ చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. దీంతో 5,691 మంది చేనేత కార్మికులకు లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు. ఇంతకుముందు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం 2017 ఏప్రిల్ 1వ తేది నుండి 2024 మార్చి 31 వరకు అన్ని బ్యాంకులు మరియు జిల్లా

-మిగతా 2 లో



## ఫార్మాసిటీ భూములపై గద్దల్లా వాలిన కాంగ్రెస్ నేతలు..

- ఎన్నికల్లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కిన ముఖ్యమంత్రి
- అడ్డంగా దోచుకుంటున్న నేతలు
- రైతులను మోసం చేస్తున్నా పట్టించుకోరా: కేటీఆర్

హైదరాబాద్, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
హైదరాబాద్ ఫార్మాసిటీ భూములను కాంగ్రెస్ పార్టీ నేతల దోపిడి చేస్తున్నారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలవగానే ఫార్మాసిటీ ప్రాజెక్టును రద్దు చేసి, భూములను రైతన్నలకు తిరిగి ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కిన ముఖ్యమంత్రి, తమ కాంగ్రెస్ లీడర్లతో కలిసి ఫార్మాసిటీ

-మిగతా 2 లో




## దేశానికి మోడల్‌గా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్

- తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ పునరవ్యవస్థీకరణ
- పరివాహక ప్రాంత నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు
- రెవెన్యూ,సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి పొంగులేటి

హైదరాబాద్, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంత వరకు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ఉండేలా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్ అథారిటీని బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికి ఒక మోడల్‌గా ఉండేలా వ్యవస్థను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ ను పునర్వ్యస్థీకరించినట్లు వెల్లడించారు. ఈ సంస్థకు గౌరవ ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉంటారని ఇందులో రెవెన్యూ, హోమ్, ఆర్థిక, వైద్య ఆరోగ్యం,

-మిగతా 2 లో



## మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

- జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల జాతర

ములుగు,జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల మహా జాతర తేదీలు ఖరారయ్యాయి. మేడారం మహా జాతర 2026 తేదీలను కోయ పూజారులు ప్రకటించారు. 2026 జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరుగనుంది.మేడారంలో 2026లో నిర్వహించే శ్రీ సమ్మక్క సారలమ్మ మహాజాతర తేదీలను పూజారులు ఖరారు చేశారు. జాతర తేదీలను పూజారుల సంఘం అధ్యక్షుడు

-మిగతా 2 లో

## పర్యావరణ పరిరక్షణలో సమితి సేవలు ప్రశంసనీయం

- లోగో ఆవిష్కరించిన మాజీ మంత్రి డీకే అరుణ

హైదరాబాద్, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
పర్యావరణ పరిరక్షణలో తనదైన ముద్ర వేస్తున్న పర్యావరణ పరిరక్షణ సమితి సంస్థ రూపొందించిన లోగోను మాజీ మంత్రి డీకే అరుణ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యకలాపాలను ఆమె సమీక్షించి, అభినందనలు తెలిపారు. "సామాజిక బాధ్యతతో పర్యావరణం కోసం సమితి చేస్తున్న కృషి ప్రశంసనీయమైనది. యువతలో చైతన్యం రేకెత్తించేలా కార్యక్రమాలు రూపొందిస్తున్న విధానం అభినందనీయం" అని డీకే అరుణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో






పర్యావరణ పరిరక్షణ సమితి ఛైర్మన్ నరేష్ దండు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – "పచ్చదనం పరిరక్షణే లక్ష్యంగా సమితి నిరంతరం పనిచేస్తోంది. విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం కలిగించేందుకు పలు ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నాం" అని వివరించారు. పర్యావరణ పరిరక్షణే భవిష్యత్ తరాలకు అద్భుతమైన వరంగా మిగలుతుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు.

# కార్పొరేట్ స్థాయిలో సర్కారు వైద్యం

(మొదటి తరువాయి)

చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేయొచ్చని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలుగుతున్నామని చెప్పడానికే మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్‌కు ఏఐజీ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. గరంలోని బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. నగర ప్రజలకు రెండో అతిపెద్ద హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్, తెలంగాణకు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని.. ఆయన సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిందని తెలిపారు. నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. 66 దేశాల నుంచి పేషంట్స్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు వస్తున్నారని ఇది గర్వకారణమన్నారు. ఇకపోతే గోశామహల్ లో నూతన ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించబోతున్నామని.. పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తయితే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని.. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని.. అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు హెల్త్ ప్రొఫైల్ కార్డును క్రియేట్ చేయాలని భావిస్తున్నామన్నారు. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయని తెలిపారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించామని.. రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాని పేర్కొన్నారు. వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలన్నారు. సాంకేతిక రంగంలో ప్రపంచంలో హైదరాబాద్ కూడా ఒక వేదికగా మారిందని అన్నారు. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి హైదరాబాద్‌కు డైరెక్ట్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని.. కనెక్టివిటీ పెరిగితే హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# దేశానికి మోడల్‌గా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్

(మొదటి తరువాయి)

భారీ నీటిపారుదల, రహదారులు భవనాలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రులు సభ్యులుగానూ, చీఫ్ సెక్రటరీ మెంబర్ కన్వీనర్‌గాను, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారని తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో గోదావరి మరియు కృష్ణా నదీ పరివాహక జిల్లాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో చీఫ్ సెక్‌లటరీ కె. రామకృష్ణారావు, విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ 'వాతావరణ మార్పుల వల్ల ఆకస్మికంగా వచ్చే వరదలు, వర్షాల సమాచారాన్ని ఐఎండీతో సమన్వయం చేసుకొని శాస్త్రీయంగా విశ్లేషించుకొని ఎప్పటికప్పుడు పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందించేలా వ్యవస్థను రూపొందించుకోవాలి. సమాచార వ్యవస్థ మరింత బలోపేతం కావాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో వర్షాలు, వరదలకు సంబంధం ఉన్న ఇరిగేషన్, విద్యుత్, హెల్త్, వ్యవసాయం, పోలీస్, రవాణా తదితర విభాగాలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలను మనం అడ్డుకోలేం కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడానికి ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకుంటే నష్టాన్ని వీలైనంతవరకు తగ్గించగలుగుతాం. ప్రధానంగా కృష్ణా గోదావరి పరీవాహక ప్రాంతాల అధికార యంత్రాంగం వరద ముంపును ముందుగానే గుర్తించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. దీనివలన మనం నష్టాన్ని తగ్గించినవారమవుతాం అన్నారు.నదీపరివాహక ప్రాంతాల్లో ఏ మేరకు వరద ఉధృతి వస్తే ఏఏ గ్రామాలు ముంపునకు గురౌతాయోనన్న సమాచారాన్ని నీటిపారుదల శాఖ ముందుగానే అందించాలి. ఇతర రాష్ట్రాలలో వచ్చే వరద వివరాలు, స్థానికంగా పడిన వర్షం వివరాలు, ఎంత నీటిని విడుదల చే?స్తారనే విషయాలు సవివరంగా ఉండాలి. నదీ పరివాహక ప్రాంతాల్లోని నివాసితులను వరదలు వచ్చిన ప్రతిసారీ సురక్షిత ప్రాంతాలకు తరలించడం కంటే వారికి శాశ్వత నివాసం కల్పించాలి. ఇందుకు సంబంధించి నివాసితుల వివరాలను గుర్తిస్తే అదనపు కోటా కింద ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని తెలిపారు. భారీ వర్షాలు, వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ మెకానిజాన్ని సిద్ధం చేసుకోవాలి. ఈ ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల గత ఏడాది నా నియోజకవర్గం పాలేరులో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేకపోయానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిర్ లిఫ్ట్ మెకానిజం ఏవిధంగా ఉండాలి, విపత్తు సంభవించిన ప్రాంతానికి ఏవిధంగా చేరుకోవాలి వంటి

# మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు


(మొదటి తరువాయి)



సిద్ధబోయిన జగ్గారావు ప్రకటించారు. బుధవారం మేడారంలోని ఎండోన్‌మెంట్ కార్యాలయంలో పూజారులు, పుర ప్రజలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు మాట్లాడారు.2026 జనవరి 28వ తేదీ నుంచి మేడారం జాతర ప్రారంభం అవుతుందని తెలిపారు. 28న బుధవారం సాయంత్రం కన్నెపల్లి నుండి సారలమ్మ, పూనుగొండ్ల నుండి పగిడిద్దరాజు, కొండాయి నుండి గోవిందరాజులను గ్దదెలపైకి తీసుకొస్తారని, జనవరి 29వ సాయంత్రం చిలుకలగుట్ట నుండి సమ్మక్క తల్లిని గద్దె మీదకు తీసుకొస్తారని తెలిపారు. అదేవిధంగా జనవరి 30వ తేదీన వన దేవతలకు మొక్కులు చెల్లింపులు, జనవరి 31వ తేదీన తల్లుల వన ప్రవేశం ఉంటుందని ప్రకటించారు. అనివార్య కారణాల రీత్యా 2024 జాతర తేదీలను 9 నెలల ముందుగానే ప్రకటించారు. నాలుగు రోజుల పాటు ఈ జాతర జరుగుతుంది. ఆపై 30న వన దేవతలకు భక్తులు తమ తమ మొక్కులను చెల్లించే కార్యక్రమం ఉంటుంది. 31న సాయంత్రం 6 గంటల సమయంలో సమ్మక్క, సారలమ్మ దేవతలు, గోవింద రాజు, పగిడిద్ద రాజు దేవుళ్ల వన ప్రవేశంతో జాతర ముగుస్తుందని కోయ పూజారులు వెల్లడించారు. ఈ జాతరకు ఏర్పాట్లు చేయాల్సిందిగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పూజారులు కోరుతున్నారు. కాగా.. తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం జాతర జరుగుతుంది. ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ జాతరను నిర్వహిస్తుంటారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ధి చెందింది.

# ఐ లవ్ యూ' చెప్పడం లైంగిక వేధింపు కాదు..

## -బాంబే హైకోర్టు సంచలన తీర్పు



బాంబే -జూలై 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
పదేళ్ల నాటి లైంగిక వేధింపుల కేసులో బాంబే హైకోర్టు సంచలన తీర్పు చెప్పింది. 'ఐ లవ్ యూ' అని చెప్పడం లైంగికంగా వేధింపులకు గురిచేసినట్లు కాదని కోర్టు పేర్కొంది. 11వ తరగతి చదువుతున్న 17 ఏళ్ల బాలికకు 2015 అక్టోబర్‌లో ఓ యువకుడు 'ఐ లవ్ యూ' చెప్పాడు. దాంతో తమ కూతురిని ప్రేమ పేరుతో లైంగికంగా వేధించాడని ఆ బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ కేసు విచారణ జరిపిన నాగ్‌పూర్ సెషన్స్ కోర్టు 2017 ఆగస్టులో నిందితుడికి మూడేళ్ల జైలుశిక్ష, రూ.5000 జరిమానా విధించింది. దాంతో నిందితుడు సెషన్స్ కోర్టు తీర్పును బాంబే హైకోర్టులో సవాల్ చేశాడు. అతని పిటిషన్‌పై విచారించిన హైకోర్టు యువకుడు నోటితో ఐ లవ్ యూ చెప్పినంత మాత్రాన అది లైంగిక వేధింపు కాదని వ్యాఖ్యానించింది. నిందితుడు బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆధారాలు లేవని పేర్కొంది. బాలికను అసభ్యంగా తాకడం, ఆమెతో అసభ్యంగా మాట్లాడటం, అసభ్యకరమైన సైగలు చేయడం లాంటివి చేసి ఉంటే.. వాటిని లైంగికవాంఛతో చేసిన చర్యలుగా భావించి లైంగిక వేధింపులుగా పరిగణించవచ్చని, కేవలం ఐ లవ్ యూ చెప్పడాన్ని లైంగిక వేధింపుగా పరిగణించలేమని హైకోర్టు స్పష్టం చేసింది. నాగ్‌పూర్ సెషన్స్ కోర్టు ఇచ్చిన తీర్పును కొట్టేసి, నిందితుడికి బెయిల్ ఇచ్చింది.

# రష్యాతో వాణిజ్యాన్ని సహించం

డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. చాలా తక్కువ సుంకాలతోనే ఈ డీల్ ఉండనున్నట్లు తెలిపారు. 'త్వరలోనే భారత్‌తో ఒప్పందం కుదుర్చుకోనున్నాం. అది ఒక కొత్త డీల్ అవుతుంది. ప్రస్తుతం భారత్ ఇంకా దాన్ని అంగీకరించలేదు. వాళ్లు డీల్‌కు ఒప్పుకుంటే తక్కువ సుంకాలు విధించేలా ఒప్పందం కుదురుతుంది' అని అధ్యక్షుడు పేర్కొన్నారు. జులై 9 కల్లా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని ఇరుదేశాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలోనే దీనిపై చర్చలు కూడా జరుపుతున్నాయి. 'రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ.. ఉక్రెయిన్‌కు సాయం చేయని దేశాల ఉత్పత్తులపై 500 శాతం సుంకం విధిస్తాం. ఆ దేశం నుంచి చమురును భారత్, చైనాలు 70శాతం కొనుగోలు చేస్తున్నాయి' అని లిండ్సే పేర్కొన్నారు. ఆగస్టులో బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలిపారు. ఈ బిల్లుపై ట్రంప్ కూడా ఓకే చెప్పారని వెల్లడించారు. రష్యాను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసే యూఎస్ ప్రయత్నాల్లో ఇది ఒకటిగా తెలుస్తోంది. ఈ బిల్లు అమల్లోకి వస్తే.. రష్యా నుంచి పెద్దమొత్తంలో ముడి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇది మన ఔషధాలు, వస్త్రాలు వంటి ఎగుమతులపై ప్రభావం పడుతుంది. ఇక, ఉక్రెయిన్‌కు మద్దతు ఇచ్చే దేశాల కోసం లిండ్సే మరో ఒప్పందాన్ని ప్రతిపాదించనున్నట్లు తెలుస్తోంది.

# మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

(మొదటి తరువాయి)

పరిశ్రమ నుంచి కోటి పరిహారంతో పాటు అన్ని రకాల బీమా క్లెయిమ్ చెల్లిస్తాం. గాయపడ్డ వారికి పూర్తి వైద్యం అందిస్తాం. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. పరిశ్రమ ప్రమాదంపై నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి లేఖ రాశాం. మూడు నెలల పాటు కంపెనీ కార్యకలాపాలు మూసివేస్తున్నాం. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదు. ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం దర్యాప్తు చేస్తుంది. ప్రభుత్వం దర్యాప్తు నివేదిక కోసం వేచి చూస్తున్నాం' అని సిగాచీ కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదం ఘటనకు సంబంధించి దర్యాప్తుకు సహకరిస్తామని.. నిబంధనలు పాటిస్తాం అని ప్రకటనలో తెలిపింది. ప్రమాదంలో గాయపడిన వారికి సాయం చేయటంతో పాటు వారి కుటుంబాలకు పునరావాసం కల్పిస్తామని వివేక్ కుమార్ పేర్కొన్నారు. 35 ఏళ్లలో ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ఇది ఘోర ప్రమాదని పేర్కొన్నారు. 3 నెలల పాటు కంపెనీని తాత్కాలికంగా మూసివేస్తున్నా ప్రకటించారు. కంపెనీని పదేళ్ల క్రితం ఎలాంగో గౌడకు లీజుకు ఇచ్చామని.. కంపెనీ బాధ్యతలు ఆయనే చూస్తున్నారని తెలిపారు. పేలుడు ఘటనలో ఎలాంగో గౌడ చనిపోవటంతో వివరాలు తెలియడం లేదని తెలిపారు. ప్రమాదంపై స్టాక్ ఎక్ఛేంజ్ కు సమాచారం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇక సిగాచి కంపెనీపై 4 సెక్షన్ల కింద కేసు నమోదైంది. కంపెనీ ఉద్యోగి యశ్వంత్ ఇచ్చిన కంప్లైంట్ తో కేసు నమోదయ్యింది. కంపెనీలో వాడుతున్న పాత మిషనరీ కారణంగా పేలుడు సంభవించినట్లు ఎఫ్ఐఆర్ లో పోలీసులు పేర్కొన్నారు.

# చేనేత కార్మికుల రుణమాఫీకి 33 కోట్లు

(మొదటి తరువాయి)

సహకార కేంద్ర బ్యాంకుల్లో చేనేత వస్త్రాల ఉత్పత్తి, వృత్తి సంబంధిత కార్యకలాపాల కోసం తీసుకొన్న రూ. లక్ష వరకు రుణాల (అసలు, వడ్డీ కలిపి)కే మాఫీ వర్తిస్తుందని మంత్రి తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాల వారిగా లబ్దిదారుల వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగు తుందని, వెరిఫికేషన్ పూర్తయిన వెంటనే కార్మికుల ఖాతాలలో రుణమాఫిని జమ చేయడం జరుగుతుందని అన్నారు. రుణ మాఫీ జరిగిన అనంతరం చేనేత కార్మికులు కోరుకుంటే బ్యాంకర్లు మళ్లీ ఆ మేరకు రుణాన్ని బ్యాంకులు మంజూరు చేస్తాయని మంత్రిగారు పేర్కొన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి చేనేత కార్మికుల సంక్షేమం కోసం దాదాపు 920 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. చేనేత కార్మికులకు ఎల్లప్పుడు పనికల్పించాలనే ఉద్దేశ్యంతో అన్ని ప్రభుత్వ శాఖలు ÷ుఉఅక్ష నుండే వస్త్రాలు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్టు, అందుకు అనుగుణంగా ఇప్పటికే 579 కోట్ల విలువైన వస్త్రాలకు వివిధ ప్రభుత్వ శాఖల నుండి ఆర&ధర్లు వచ్చాయని అన్నారు. ఇందిరా మహిళాశక్తి చీరల పథకం ద్వారా సిరిసిల్లలోని 16 వేల మరమగ్గాలకు నిరంతరం పని కల్పించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. 193 కోట్లు చేనేత అభయహస్తం పథకాన్ని అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వం కార్మికులకు చెల్లించకుండా వదిలేసిన 290 కోట్లను నేతన్నకు చేయూత పథకం కింద కార్మికుల ఖాతాలలో జమ చేశామన్నారు. మా ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని ఆయన ఈ సందర్భంగా మరోసారి తెలియజేశారు.

## ఫార్మాసిటీ భూములపై గద్దల్లా వాలిన

# కాంగ్రెస్ నేతలు..

(మొదటి తరువాయి)

భూములను కొట్టేస్తున్నారు. ఫార్మాసిటీ భూములపై కాంగ్రెస్ నేతలు గద్దల మాదిరి వాలి దోచుకుంటున్నారు. ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చిన రైతన్నలకు నష్టపరిహారంగా కేటాయించిన ఇండ్ల స్థలాలను కాంగ్రెస్ నేతలు తమ పేర్లపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. రైతన్నలకు దక్కాల్సిన ఇండ్ల స్థలాలను అతి తక్కువ రేట్లకు బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. రైతన్నలకు నష్టపరిహారం గా దక్కాల్సిన దానిని కాంగ్రెస్ నేతలు ఎందుకు దోచుకుంటున్నారని నిలదీసారు. రాష్ట్ర అభివృద్ధి కోసం భూములు ఇచ్చిన రైతన్నలను కూడా వదలకుండా, దోపిడి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ తీరు సిగ్గుచేటు అని కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మరిచిపోయి, ఇప్పుడు రైతులకు ఇవ్వాల్సిన భూములను కాంగ్రెస్ నేతలు స్వాధీనం చేసుకుంటున్నారన్న ఆరోపణలు చేశారు. కేటీఆర్ ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్‌లో, 'రంగారెడ్డి జిల్లాలో ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం ఇప్పటి వరకు హక్కుగా రావాల్సిన ఇంటి స్థలాలను ఇవ్వలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్టు, మీర్‌ఖాన్‌పేట లేఅవుట్‌లో పొజిషన్ ఇవ్వడమైతే ఫలించలేదని గుర్తు చేశారు.రాష్ట్ర అభివృద్ధికి తమ భూములు ఇచ్చిన రైతన్నలను వదలకుండా, నష్టపరిహారంగా ఇచ్చే భూముల్ని కూడా దోచుకుంటున్న తీరు సిగ్గుచేటు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ మండిపడ్డారు.

## 2025 జూలై 3, గురువారం తెలుగు పంచాంగం




మాసం - పక్షం
మాసం: ఆషాఢ మాసం (అమాంత)
పక్షం: శుక్లపక్షం
తిథి
అష్టమి: జూలై 2, ఉదయం 5:39 నుండి జూలై 3, ఉదయం 4:03 వరకు
నవమి: జూలై 3, ఉదయం 4:03 నుండి జూలై 4, తెల్లవారుజాము 2:05 వరకు
నక్షత్రం
హస్త: జూలై 2, ఉదయం 5:51 నుండి జూలై 3, ఉదయం 5:21 వరకు
చిత్తా: జూలై 3, ఉదయం 5:21 నుండి జూలై 4, ఉదయం 4:29 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:10 - 4:58
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:55 - 12:47
అశుభ సమయాలు
రాహుకాలం: మధ్యాహ్నం 1:54 - 3:31
యమగండం: ఉదయం 9:04 - 10:41
గులిక కాలం: ఉదయం 6:27 - 8:04
దుర్ముహూర్తం: ఉదయం 10:10 -11:02, మధ్యాహ్నం 3:38 %- 4:30
వర్జ్యం: ఉదయం 7:27 - 9:01

# వసతి గృహాలు, గురుకులాలపై మంత్రుల సమీక్ష



హైదరాబాద్, జూలై 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
హైదరాబాద్ ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో విద్యార్థుల సంక్షేమం, వసతుల మెరుగుదలపై ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థుల హాస్టళ్లను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నది ముఖ్య ఆదేశం. ఎవరు, ఎప్పుడు, ఏ హాస్టల్‌ను సందర్శించారన్న వివరాలతో క్యాలెండర్ రూపొందించాలని సూచించారు. ఈ పర్యటనల్లో మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు కూడా పాల్గొనాలన్నది మరో సూచన. అద్దె భవనాల్లో నడుస్తున్న వసతి గృహాల వివరాలు, యజమానుల సమాచారం, భవనాల సౌకర్యాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. దోమతెరల ఏర్పాటు, నిరంతర నీటి సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ కార్డులు జారీ చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు, మెడికల్ అండ్ హెల్త్ అధికారులు సమన్వయంతో వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు కార్పొరేట్ ఆసుపత్రుల సహకారంతో ఆన్‌లైన్ ద్వారా ఉచిత వైద్య సేవలు అందించే ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యార్థుల డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. డాక్టర్ల సూచనల మేరకు ఖరారు చేసిన మెనూను హాస్టళ్లలో స్పష్టంగా కనిపించేలా బ్యానర్ల రూపంలో ప్రదర్శించాలని సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాలల భవనాలపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసి విద్యుత్ అవసరాలను తీర్చుకునే ప్రణాళికలు రూపొందించాలన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ అమలు, సొసైటీల వారీగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అభివృద్ధిపై సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్సీ గురుకుల సెక్రటరీ అలుగు వర్షిని, మైనార్టీ వెల్ఫేర్ కమిషనర్ షఫీ, బీసీ గురుకుల సెక్రటరీ సైదులు, ఎస్టీ గురుకుల సెక్రటరీ సీతా లక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మలబార్ గోల్డ్ యూనిట్ ప్రారంభానికి సిద్ధమవుతున్న మహేశ్వరం.


-మలబార్ గోల్డ్ యూనిట్ ప్రారంభ ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు



మహేశ్వరం,జులై 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్):
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కెసి తండా గ్రామపంచాయతీలో మలబార్ గోల్డ్ & డైమండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్మించిన నూతన మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు త్వరలో విచ్చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కిచన్న లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి తదితరులు సందర్శించి అవసరమైన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు.

## ఖర్గే సభను విజయవంతం చేయండి

-గ్రామ అధ్యక్షుల సమ్మేళనానికి పిలుపునిచ్చిన ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్



కడ్తాల్, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
జూలై 4న ఎల్బీ స్టేడియంలో జరగనున్న గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరుకానున్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఖర్గే నేతృత్వంలో కార్యకర్తలకు దిశానిర్దేశం లభిస్తుందని, ప్రజా సంక్షేమ పథకాల అమలుపై చర్చ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీసీసీ ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నేనావత్ భీక్య నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు జహంగీర్ బాబా, శంకర్, జగన్, యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కైలాస్, సీఏ సతీష్, పోస్టుమాస్టర్ సుస్మితకు సన్మానం




కరీంనగర్, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
డాక్టర్స్ డే, చార్టెడ్ అకౌంటెంట్ డే, పోస్టల్ డే సందర్భంగా వాసవీ వనిత క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ పబ్బా కైలాస్, సీఏ రేణికుంట సతీష్, పోస్టుమాస్టర్ పి. సుస్మితలకు చిరు సన్మానం చేశారు. క్లబ్ అధ్యక్షురాలు జిల్లా రజిత, కార్యదర్శి వంగల రజిత సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

## ఏకలవ్య గురుకులంలో సైబర్ నేరాల పై అవగాహన

-విద్యార్థులు అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలి: డీఎస్పీ గిరి కుమార్




వెల్దండ, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
వెల్దండ మండలంలోని గుండాల గ్రామంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సైబర్ క్రైమ్ బ్రాంచ్ డీఎస్పీ గిరి కుమార్ విద్యార్థులను ఉద్దేశించి కీలక సూచనలు చేశారు.సోషల్ మీడియా వేదికగా అపరిచితులతో స్నేహాలు పెంచుకోవడం, వ్యక్తిగత వివరాలు, బ్యాంకింగ్ సమాచారం పంచుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకోకుండా జాగ్రత్తలు పాటించాలని, క్రమశిక్షణతో చదువుకొని సమాజం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. చదువు పట్ల శ్రద్ధ పెంచుకోవాలని, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కోడం భాస్కర్, ఏఎస్ఐ జక్కిల్లా, కానిస్టేబుళ్లు శ్రీను, కృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగులో నాగర్‌కర్నూల్ జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలి

-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




నాగర్‌కర్నూల్, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఆయిల్ పామ్ సాగులో నాగర్‌కర్నూల్ జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకాంక్షించారు. జడ్చర్ల నియోజకవర్గంలోని ఊర్కొండ మండలం మాదారం గ్రామంలో రైతు శ్రీకాంత్ పొలంలో నిర్వహించిన ఆయిల్ పామ్ మొక్కల నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ట్రాక్టర్‌లో ప్రయాణించి రైతు పొలానికి చేరుకుని, 10 ఎకరాల్లో 500 మొక్కలతో సాగు ప్రారంభించిన శ్రీకాంత్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మరో రైతు కృష్ణారెడ్డి పొలంలో మొక్కలు నాటి, మొదటి క్రాప్ కట్టింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగుకు నాగర్‌కర్నూల్ జిల్లా వాతావరణం అనుకూలమని, పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు కూడా దీన్ని ధృవీకరించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సాగుకు ప్రోత్సాహం ఇస్తోందని, రైతులకు అవసరమైన సాయం అందిస్తోందని వివరించారు. ప్రస్తుతం నాటిన మొక్కలు నాలుగో సంవత్సరం నుంచి 30 ఏళ్లపాటు దిగుబడి ఇస్తాయని, ఆయిల్ దిగుమతులను తగ్గించేందుకు ఆయిల్ పామ్ తోటలు కీలకమని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలో 7 వేల ఎకరాల్లో సాగు జరుగుతుండగా, 60 వేల మంది రైతులు 10 ఎకరాల పొలాలు కలిగి ఉన్నారని, వారు ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారిస్తే స్థిర ఆదాయం సాధ్యమవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి వెంకటేశం, తహసీల్దార్ యూసఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

- కూన శ్రీశైలం గౌడ్



గాజులరామారం, జూలై 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
హైదరాబాద్ గాజులరామారం సిటీ ప్యాలస్ వేదికగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన సమీకరణ సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, శశికళ యాదవ రెడ్డి, గజ్జెల కాంతం, మిథున్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్, గ్రంథాలయ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు. సభలో మాట్లాడిన కూన శ్రీశైలం గౌడ్, జూలై 4న లాల్ బహదూర్ స్టేడియంలో జరగనున్న గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరై పార్టీ బలాన్ని చాటాలని కోరారు. సమ్మేళనం ద్వారా కాంగ్రెస్ పార్టీ పునరుత్థానానికి బలమైన సంకేతం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభా ప్రాంగణం నినాదాలతో మార్మోగింది.

## తలకొండపల్లిలో వంటగది దుస్థితి

-వర్షం పడితే వంట ఆగుతుంది .
-ఎండలు మండితే వంటవారు తాళలేరు



తలకొండపల్లి, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో వంటగది పరిస్థితి దయనీయంగా మారింది. ఐదు, ఆరు ప్రభుత్వాలు మారినా వంటగది మాత్రం మారలేదు. పైకప్పు లేకుండా, తలుపులు లేకుండా, కనీస వసతులు లేకుండా వంటగది ఇప్పటికీ అదే దుస్థితిలో ఉంది. వర్షాకాలంలో కట్టెలు తడిసి వంట చేయడం కష్టంగా మారుతోంది. నేలపై బండలు లేకపోవడంతో కూరగాయలు కోడుతున్న సమయంలో ఇసుక కలిసిపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. తలుపులు, కిటికీలు లేకపోవడంతో పంది కొక్కులు, ఎలుకలు వంటగదిలో తిరుగుతున్నాయి. వంటవారు ఎండలోనూ, వానలోనూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేదు. ప్రజా ప్రతినిధులు కూడా పట్టించుకోకపోవడం బాధాకరం. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంటగదికి పైకప్పు, తలుపులు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# లెక్కల మాస్టర్‌గా మారిన కలెక్టర్

### సిర్సవాడ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**
విద్యార్థుల మధ్యలో కలెక్టర్ బాదావత్ సంతోష్ లెక్కల మాస్టర్‌గా మారారు. తాడూరు మండలంలోని సిర్సవాడ ZPHS పాఠశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల నిర్వహణ, శుభ్రత, మధ్యాహ్న భోజన నాణ్యతపై స్వయంగా పరిశీలన జరిపారు. విద్యార్థులకు అందుతున్న భోజనం నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్, వంటగది సిబ్బందికి తగిన సూచనలు చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషణపై ప్రభుత్వం ఎంతగానో శ్రద్ధ తీసుకుంటోందని, అందుకే నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. విద్యార్థులతో మమేకమై మాట్లాడిన కలెక్టర్, వారికి పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, నోటుపుస్తకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు లెక్కల పాఠం బోధించారు. తాను విద్యార్థిగా ఉన్నప్పుడు లెక్కల పట్ల ఉన్న ఆసక్తిని గుర్తు చేసుకుంటూ, తానే స్వయంగా బోధించడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. "కలెక్టర్ గారు లెక్కలు చెప్పిన విధానం మాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది" అని కొందరు విద్యార్థులు పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన జాగ్రత్తలు పాఠశాలల్లోనే కాకుండా ఇంట్లోనూ పాటించాలని కలెక్టర్ సూచించారు.

# నాగర్‌కర్నూల్‌లో పోలీస్ డ్యూటీ మీట్‌కు రంగం సిద్ధం

### -రేపటి నుంచి రెండు రోజులపాటు ప్రతిభా పోటీలు




**నాగర్‌కర్నూల్, జూలై 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన పోలీస్ అధికారుల ప్రతిభను వెలికితీయడానికి నాగర్‌కర్నూల్ జిల్లాలో పోలీస్ డ్యూటీ మీట్ 2025కు రంగం సిద్ధమైంది. రేపు ఉదయం 10:30 గంటలకు జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ డ్యూటీ మీట్ రెండు రోజులపాటు ఓల్డ్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ మరియు న్యూ హెడ్‌క్వార్టర్స్‌లలో జరగనుంది. ఇందులో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఐదు జిల్లాల పోలీస్ అధికారులు పాల్గొననున్నారు. వివిధ విభాగాల్లో నిర్వహించనున్న పోటీల్లో వారు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, "ఫోరెన్సిక్ సైన్స్ రిటన్ టెస్ట్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, మెడికో లీగల్ టెస్ట్, ఎగ్జిబిట్స్ లిఫ్టింగ్ & ప్యాకింగ్, ఫింగర్ ప్రింట్స్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ & వీడియోగ్రఫీ, అబ్జర్వేషన్ టెస్ట్, డాగ్ స్క్వాడ్" విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు జూలై 4న పోలీస్ ఉన్నతాధికారుల చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ వెల్లడించారు. పోలీస్ వ్యవస్థలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు, సేవల నాణ్యతను మెరుగుపర్చేందుకు ఈ డ్యూటీ మీట్ దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# మహేశ్వరం మహిళా కమిటీల నూతన నియామకాలు

### -కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సమక్షంలో బాధ్యతలు స్వీకరించిన నాయకులు



**మహేశ్వరం,జులై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి భీంభరత్ ఆదేశాల మేరకు,మహేశ్వరం నియోజకవర్గ మహిళా కమిటీలు మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కిచ్చన్న లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో,మహేశ్వరం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సమత నేతృత్వంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలిగా భవనం పద్మారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ మహిళా జనరల్ సెక్రటరీగా సుగుణ,కందుకూరు మండల అధ్యక్షురాలిగా కవిత,కందుకూరు జనరల్ సెక్రటరీగా ప్రభావతి,మీర్పేట్ వైస్ ప్రెసిడెంట్‌గా రేణుక,జలపల్లి మున్సిపల్ మహిళా అధ్యక్షురాలిగా నజీమ్ సుల్తానా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా నాయకులు,కార్యకర్తలు పాల్గొని, కొత్త కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా సాగింది.

# కిచన్నగారి లక్ష్మారెడ్డి అధ్యక్షతన ప్రిపరేటరీ సమావేశం

### -పాల్గొన్న బొంతు రామోహన్,డా.పర్ణికా రెడ్డి




**మహేశ్వరం,జులై 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలోని కేఎల్ఆర్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ కిచన్న లక్ష్మారెడ్డి అధ్యక్షతన చేవెళ్ల పార్లమెంట్‌కు సంబంధించిన ప్రిపరేటరీ సమావేశం ఈ రోజు ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి ఉపాధ్యక్షులు బొంతు రామోహన్,చేవెళ్ల పార్లమెంట్ అబ్జర్వర్ & ఎమ్మెల్యే డా.పర్ణికా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్‌లు,కన్వీనర్లు,కోఆర్డినేటర్లు,మార్కెట్ కమిటీ & ఆలయ కమిటీల పాలకవర్గ సభ్యులు, సబ్‌కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు షీ టీం భరోసా

### -వేధింపులపై కఠిన చర్యలు
### -అవగాహన కార్యక్రమాలు ముమ్మరం



**నాగర్‌కర్నూల్, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మహిళలు, బాలికల భద్రత కోసం షీ టీం నిరంతరం కృషి చేస్తోందని జిల్లా అదనపు ఎస్పీ సిహెచ్ రామేశ్వర్ తెలిపారు. విద్యా సంస్థలు, మహిళలు పనిచేసే ప్రదేశాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గడిచిన జూన్ నెలలో మహిళలపై వేధింపులపై 10 ఫిర్యాదులు అందగా, వాటిలో 2 క్రిమినల్ కేసులు, 4 పెట్టీ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. నలుగురు పోకిరీలకు కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించగా, ఒక యువతిని వేధించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. మొత్తం 13 అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. మహిళలు, విద్యార్థినీలు ఒంటరిగా ప్రయాణించే సమయంలో టీ- సేఫ్ యాప్ వినియోగించుకోవాలని సూచించారు. ఇది వారి ప్రయాణంలో భద్రత కల్పిస్తుందని తెలిపారు. వేధింపులకు గురైన వారు ధైర్యంగా షీ టీం నంబర్ 8712657676కు లేదా డయల్ 100కు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని హెచ్చరించారు. మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. మహిళల భద్రత కోసం షీ టీం నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోందని తెలిపారు.

# మహేశ్వరం మండల్ ఐ.ఎన్.టి.యు.సి ప్రెసిడెంట్‌గా శివ యాదవ్ నియామకం



**మహేశ్వరం జులై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న లక్ష్మారెడ్డి సర్ చేతుల మీదుగా మహేశ్వరం మండల్ ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షుడిగా మొహబత్ నగర్ గ్రామానికి చెందిన శివ యాదవ్ కి నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను అభినందిస్తూ,కార్మికుల హక్కుల కోసం నిబద్ధతతో పనిచేయాలనే ఆకాంక్ష వ్యక్తమైంది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి,మహేశ్వరం నియోజకవర్గం ఐ.ఎన్.టి.యు.సి కార్మిక విభాగం అధ్యక్షులు నడికుడ శివ,ఎస్టీసీఎల్ మాజీ అధ్యక్షులు నేనవత్ రాజు నాయక్,మద్ది కరుణాకర్ రెడ్డి,మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లూర్ రాజు తదితరులు పాల్గొన్నారు.


# పదవీ విరమణ పొందిన జ్ఞానేశ్వర్, రాజేందర్ లను ఘనంగా సత్కరించిన బీజేపీ నేత శ్రీరాములు.



**మీర్పేట్,జులై 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ ఇటీవల పదవీ విరమణ పొందిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు జ్ఞానేశ్వర్ నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కమిషనర్ రిని స్థానిక బీజేపీ కార్పొరేషన్ నేతలతో కలిసి ఘనంగా సత్కరించారు. అలాగే జాతీయ తపాలా శాఖలో నుండి పదవీ విరమణ పొందిన విశ్వహిందూ పరిషత్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కళ్లెం రాజేందర్ రెడ్డి ని కూడా శ్రీరాములు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి,తులసి ముకేశ్ ముదిరాజ్, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ పెండ్యాల నరసింహ,జిల్లా కౌన్సిల్ సభ్యులు సోమేశ్వర్,మాజీ కార్పొరేటర్లు కీసర హరినాథ్ రెడ్డి,కీసర కృష్ణారెడ్డి,ఇంద్రావతి,రవి నాయక్,కిషోర్,ప్రభాకర్ రెడ్డి,ప్రవీణ్,వెంకట్ రెడ్డి,బీజేపీ సీనియర్ నాయకులు సూల ప్రభాకర్, తిరుపతి రెడ్డి,దేవేందర్,దామోదర్ రెడ్డి,విక్కీ సాగర్,లత,కాసోజు అర్పితా చారి,నరసింహ, నాగేష్,రవీందర్ రెడ్డి,ప్రదీప్,సాయి,అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వృత్తికి వన్నెతెచ్చిన మా బాటసారులు

### -పి ఆర్ టి యు అధ్యక్షులు మోరెడ్డి బౌద్ధారెడ్డి




**వనపర్తి,జులై 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘంఆధ్వర్యంలో, జిల్లా కేంద్ర కార్యాలయంనందు బుధవారం డాక్టర్ రేట్లు పొందిన పలువురు ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా అధ్యక్షులు బౌద్ధారెడ్డి మాట్లాడుతూ సన్మాన గ్రహీతలు వారు నిర్వహించిన వృత్తికి వన్నెతెచ్చారని వారిని ఆదర్శంగా తీసుకొని మీ వారసులుగా కొనసాగుతామని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో పలు యూనివర్సిటీల నుంచిడాక్టరేట్లు పొందినటువంటి శ్రీ. కంటె నిరంజనయ్య స్కూల్ అసిస్టెంట్ జడ్పి హెచ్ ఎస్ బాయ్స్,వనపర్తి బండారు శ్రీనివాసులు హెల్త్ డిపార్ట్మెంట్, యాపర్ల జిల్లా పరిషత్తు హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న పలుస శంకర్ గౌడ్లను వారు చేసిన సేవలను, పొందిన సత్కారాలను గుర్తించి వారికి పిఆర్టియు వనపర్తి శాఖ ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారికి శాలువాలతోనూ ఘనంగా సత్కరించి పలువురు జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ వారు చేపట్టిన కార్యక్రమాల ఎంతో ఆనందాన్నిచ్చాయని, తోటి ఉపాధ్యాయులు ఇంతగా ప్రేమించి సన్మానం చేయడం ఆనందంగా ఉందని వారు అన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చు : ఎసిపి రాజు




**యాచారం,జూలై 02(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, నిందితుల ను గుర్తించడానికి సీసీ కెమెరాలు ఉపయోగప డుతాయన్ని ఎసిపి రాజు అన్నారు. యాచారం మండలం సింగారం గ్రామంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన CC కెమెరాలులను ఇబ్రహీంపట్నం ACP రాజు ప్రారంభించారు. ఈ కార్ర్యమంలో యాచారం ఇన్స్పెక్టర్ నందీశ్వర్ రెడ్డి అన్నారు .ఈ సందర్బంగా ఎసిపి రాజు మాట్లాడుతూ ... మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతతో సీసీ కెమోరాలు అందుబాటులోని వస్తున్నట్లు తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అన్నారు. సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గ్రామాల్లో నేరాలను నియంత్రించేందుకు, అసాంఘికకార్యకలాపాలు జరగకుండా ప్రశాంతమైన వాతవరణం కల్పించడంలో సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయని తెలిపారు. ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు స్థానిక సీఐ, ఎస్ఐలు ప్రత్యేక చొరువ చూపాలన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన దాతలు ఆదిరెడ్డి హరీష్ రెడ్డి మరియు హర్షద్ ఎసిపి అభినందించారు. ఈకార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వన్నవాడ అరుణ పాండురంగా రెడ్డి ,చైతన్య యూత్ క్లబ్ అధ్యక్షులు వన్నవాడ రవీందర్ రెడ్డి , యువ నాయకులు కడారి శ్రీశైలం , ఆనంద్ శర్మ , రాఘవేందర్ రెడ్డి , శివ , ప్రకాష్ , మాధవ్ , చంద్రకాంత్ , బాలాకుమార్ మరియు గ్రామ యువజన సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 3100 మంది విద్యార్థుల హాజరుతో అద్భుతంగా సాగిన సిప్ అబాకస్ పోటీలు




**శంషాబాద్,జులై 02(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ లోని కస్మిక్ కన్వెన్షన్ - 3 లో ఆదివారం 29-06-25 ఉదయం 21వ తెలంగాణ ప్రాంథియ సిప్ అబాకస్ ప్రాడిజీ పోటీలు 2025 లో 85 కేంద్రాల నుండి 3100 మంది బాల బాలికలు పాల్గొన్నారు.దేశవ్యాప్తంగా బాల బాలికల మెదడు సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడానికి ప్రధాన ఉద్దేశంతో సిప్ అబాకస్ నిర్వహించే ఈ పోటీ మనసు,మానసిక చాతుర్యాన్ని పెంపొందించేందుకు పెద్దసంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. సిప్ అబాకస్ పోటీలో విద్యార్థులు అబాకస్,మానసిక అబాకస్ తదితర మాడ్యూల్స్‌లో ప్రశ్నలకు తక్కువ సమయంలో సమాధానాలు చెప్పాల్సి ఉంటుంది.ఈ సందర్భంగా జరిగిన మానవ కాలిక్యులేటర్ అనే ప్రదర్శనలో పిల్లలు 11 సెకన్లలో 100కి పైగా అంకెలను జోడించి సమాధానాలు చెప్పగలగడం విశేషం.సిప్ అబాకస్ నాగోల్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ రాధిక పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన 14 మంది పిల్లలు విద్యార్థుల పేర్లు వివరించారు,1వ బహుమతి:-శ్రీ వత్సవ్ రెడ్డి వల్లపురెడ్డి,రితిక్ బోజ్జం,కొల్లిపార పునీత్ సాయి,2వ బహుమతి:-ప్రత్యక్ష సింగ్,గట్టు సౌందర్య,గుంజి హరిక,విహాన్ బోజ్జం,3వ రన్నరప్:అడపా వినయ్, రిషిరాజ్ రాయ్, కాసుల విక్రాంత్,సవితల వీర వెంకట అభిలాష్ శర్మ,సత్యకి మొహంతి,నల్గొండ తరుణ్ సాయి విజేతలుగా నిలిచారు.టీమ్స్ సభ్యులు వారిని హృదయపూర్వకంగా అభినందించారు.ఈ సందర్భంగా చిన్నారులు జీవితంలో ఇంకా ఎన్నో విజయాలను సాధించాలని కోరుతూ,అశీస్సులు,శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని టీమ్ సభ్యులు ఆకాంక్షించారు.

పర్యావరణ పరిరక్షణ సమితి
చెట్టు = అమ్మ
Nurture Nature, Promote Wellness

## చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

చెత్త ఎలా రోగంగా మారుతుంది:
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# యాదగిరిగుట్టలో స్వామివారి దర్శనం

### సైదాపూర్‌లో ఇందిరమ్మ మోడల్ ఇల్లు ప్రారంభించిన మంత్రి లక్ష్మణ్ కుమార్



**యాదాద్రి, జూలై 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ మండపంలో వేద ఆశీర్వచనాలు అనంతరం ఆలయ ఈవో వెంకట్ రావు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. తర్వాత మంత్రి ఆలేరు నియోజకవర్గంలోని సైదాపూర్ గ్రామానికి చేరుకుని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇల్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వీప్, స్థానిక శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు. పేదల ఇంటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం చేస్తున్న కృషిని మంత్రి ఈ సందర్భంగా వివరించారు.

# కంటి వెలుగుతో కొత్త ఆశలు

### -లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 40 మందికి ఉచిత శస్త్రచికిత్సలు




**మంచిర్యాల, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** లయన్స్ క్లబ్ మంఛిర్యాల్, ఎంఎస్సీఎల్ గోల్డెన్ జూబిలీ, సఖి, ఆర్‌కేపూర్ సంయుక్తంగా నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 40 మంది పేదవారికి ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించారు. రవాణా, భోజనం, మందులు, అద్దాలు కూడా ఉచితంగా అందించారు. ఈ సేవా కార్యక్రమానికి లయన్ చిదురు సురేష్, రేకుర్తి కంటి దవాఖాన వైస్ చైర్మన్ ముఖ్య భాద్యత వహించారు. మొత్తం 150 మందికి పరీక్షలు నిర్వహించగా, చికిత్స అవసరమైనవారిని ఎంపిక చేసి విజయవంతంగా డిశ్చార్జ్ చేశారు.

# మైనింగ్ శాఖపై సమీక్ష నిర్వహించిన మంత్రి వివేక్

### ఆదాయం పెంపు, భద్రత ప్రమాణాలపై అధికారులకు సూచనలు



**హైదరాబాద్, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** : మైనింగ్ రంగాన్ని మరింత సమర్థవంతంగా అభివృద్ధి చేయాలని, రాష్ట్ర ఆదాయాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని కార్మిక, గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో మైనింగ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మైనింగ్ కార్యకలాపాలు పూర్తిగా నిబంధనల మేరకు సాగాలని, భద్రతా ప్రమాణాలకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. పారదర్శకతతో పాటు పర్యావరణ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సమీక్షలో మైనింగ్ శాఖ ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల మైనింగ్ విభాగాల ప్రతినిధులు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు. శాఖ పనితీరును సమీక్షిస్తూ, అనుమతుల మంజూరు, ఆదాయ వనరుల విస్తరణ, భద్రతా చర్యల అమలుపై మంత్రి అధికారులతో చర్చించారు.

# వృద్ధురాలు లచ్చవ్వ అదృశ్యం



**హుస్నాబాద్, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** హుస్నాబాద్ నియోజకవర్గంలోని సముద్రాల మండలం కోహెడ గ్రామానికి చెందిన వేల్పుల లచ్చవ్వ (వయసు 65) నిన్న ఉదయం 10 గంటల నుంచి కనిపించకుండా పోయారు. కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఆమె ఆచూకీ తెలిసినవారు 89760 42924 లేదా 99498 86615 నంబర్లకు తెలియచేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు



**వంగూరు, జూలై 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** వంగూరు మండల పరిధిలోని పోతారెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు వేయడం ద్వారా లబ్ధిదారుల ఆనందానికి నిదర్శనంగా కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తుల సమక్షంలో సాంప్రదాయ పద్ధతిలో ముగ్గులు వేసి, పూజలు నిర్వహించి కొత్త ఇంటి కలను సాకారం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బతుక శంకర్ యాదవ్, పులిజాల బుచయ్య, నాసు రామస్వామి, బద్దుల తిరుపతమ్మ, చిలుక మంగమ్మలు పాల్గొన్నారు. అలాగే ఏఈ (హౌజింగ్) సురేష్, పంచాయతీ కార్యదర్శి రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పుట్ట రాజు, మాజీ వార్డు మెంబర్ పులిజాల రవి బాబు, భగత్ శ్రీను, గంగయ్య తదితరులు హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాయకులు సూచించారు.


# ఈ వైద్యురాలు ఇక వైద్య శిరోమణి..


### -చిన్నపిల్లల వైద్యురాలు డాక్టర్ సరితకు వైద్య శిరోమణి బిరుదు
### -నవ కళావేదిక ఆధ్వర్యంలో ప్రధానం



**షాద్ నగర్, జూలై 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కోవిడ్ సమయంలో అందించిన సేవలకు గుర్తింపుగా చిన్నపిల్లల వైద్యురాలు వైద్య శిరోమణి అయ్యారు.షాద్ నగర్ కమ్యూనిటీ ఆసుపత్రిలో చిన్న పిల్లలకు వైద్య నిపుణులుగా పనిచేస్తున్న డాక్టర్ సరిత వైద్య శిరోమణి బిరుదును అందుకున్నారు. హైదరాబాదుకు చెందిన నవకళా వేదిక ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో బుధవారం ఆమెకు ఈ బిరుదును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో, అదేవిధంగా కిమ్స్ ఆస్పత్రిలో కోవిడ్ సమయంలో వైద్య సేవలు అందించి ఎన్నో ప్రాణాలను కాపాడడం జరిగిందని అన్నారు. దీనికి గుర్తింపుగా పురస్కారం వచ్చినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా నవకళావేదిక నిర్వాహకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మాజీ స్పీకర్ మధుసూదనాచారి, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ చిరంజీవులు, బీసీ కమిషన్ సభ్యుడు తిరుమలగిరి సుందరం, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మార్వో కార్యాలయంలో ఖాళీ కుర్చీలే దర్శనం







### వర్షాన్ని లెక్కచేయకుండా వచ్చిన ప్రజలకు నిరాశ

**నాగర్‌కర్నూల్, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** జిల్లా కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలు దాటినా సిబ్బంది కనిపించకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన రైతులు, వృద్ధులు, పౌరులు ఖాళీ కుర్చీలను చూస్తూ నిరాశతో వెనుదిరిగారు. సాధారణ ప్రజలకు సేవలందించాల్సిన అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోని వ్యవహారాన్ని తక్షణమే సరిదిద్దాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



# డబుల్ రోడ్డు పనులు పూర్తి చేస్తాం

-గన్నేరువరం ప్రజల వినతికి స్పందించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**మానకొండూర్, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గుండ్లపల్లి -పొత్తూరు మార్గంలో రూ.74 కోట్లతో చేపట్టిన డబుల్ రోడ్డు పనులు నిధుల కొరతతో నిలిచిపోవడంతో గన్నేరువరం మండల ప్రజలు బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లిని కలిసి సమస్య వివరించారు. ప్రయాణానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు?ంచగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. సంబంధిత మంత్రులతో మాట్లాడి నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. త్వరలో పనులు పునఃప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, అలువాల కోటి, జె. మన్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు లయన్స్ క్లబ్ వితరణ

శ్రీవర్షిత పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం



**కరీంనగర్, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో కొత్తపల్లి మండలం కమాన్‌పూర్ SC కాలనీలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటుబుక్స్, కంపాస్ బాక్స్, ఎగ్జామ్ పాడ్స్ వితరణ చేశారు. లయన్ చిలుపూరి రాములు -లేడీ లయన్ జ్యోతి కుమార్తె శ్రీవర్షిత పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు ననువాల గిరిధర్ రావు మాట్లాడుతూ, విద్యార్థుల అవసరాలను గుర్తించి సహాయం చేయడం తమ లక్ష్యమని తెలిపారు. కార్యదర్శి పాశం నర్సింహారెడ్డి, లయన్ శంకర్, అజయ్ కుమార్, గంగాధర్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ అభివృద్ధికి కృషి

-మంథనిలో పరిశీలన చేసిన చైర్మన్ అన్నయ్య గౌడ్



**పెద్దపల్లి, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మంథని నియోజకవర్గంలోని శాఖ గ్రంథాలయాన్ని బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ పరిశీలించారు. స్థానిక గ్రంథాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, త్వరలోనే మంథనిలో ఆధునిక గ్రంథాలయ భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో రూ.10 లక్షల నిధులతో వాటర్ బోర్వెల్, మోటార్, రేకుల షెడ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. గ్రంథాలయాలను నిరుద్యోగులకు ఉద్యోగ సాధన కేంద్రాలుగా అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ నియంత్రణ మండలి సభ్యుడు శశిభూషణ్ కాచే, సహకార చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఆర్టీఏ సభ్యుడు మంథని సురేష్, కాంగ్రెస్ నాయకులు ఆయిల్ ప్రసాద్, బూడిద శంకర్, అజీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.


# యూట్యూబ్ ఛానల్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ శ్రేణులు



**ఆమనగల్లు, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణ రెడ్డి పరువుకు భంగం కలిగించేలా అసత్య ప్రచారం చేశారంటూ ఓ యూట్యూబ్ ఛానల్‌పై కాంగ్రెస్ నాయకులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యేను రబ్బరు స్టాంపుగా చిత్రీకరించడాన్ని తీవ్రంగా తప్పుబట్టి, వీడియోలను వెంటనే తొలగించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షుడు మానయ్య, మార్కెట్ కమిటీ సభ్యులు తాళ్ల రవీందర్, సాయి,శ్రీశైలం, మాజీ ఎంపీపీ అనిత విజయ్, నాయకులు రాములు, బాబా, ఫరీద్, కొండల్, నాసర్, పరమేశ్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# నల్లగొండ దేవస్థాన చైర్మన్‌గా బండారిపెల్లి లక్ష్మణ్

-పాత పాలకవర్గానికే కొనసాగింపు



**తిమ్మాపూర్, జూలై 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మానకొండూరు నియోజకవర్గం తిమ్మాపూర్ మండలంలోని నల్లగొండ గ్రామంలో గల శ్రీ సీతారామ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన పాలకవర్గానికి బండారిపెల్లి లక్ష్మణ్ మరోసారి చైర్మన్‌గా నియమితులయ్యారు. రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు గత పాలకవర్గానికే కొనసాగింపు కల్పిస్తూ బుధవారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధే ధ్యేయంగా పాలకవర్గం పని చేయాలని సూచించారు. గత ఏడాది పాలకవర్గం చూపిన నిబద్ధత, పనితీరు ఆధారంగా ఈసారి కూడా కొనసాగింపు ఇచ్చినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని, దాతల నుంచి విరాళాలు సేకరించడంలో పారదర్శకత పాటించాలని సూచించారు. పాలకవర్గ ప్రమాణ స్వీకారం అనంతరం పనులను వేగవంతం చేయాలని, ఆలయ విశిష్టతను కాపాడుతూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బండారిపెల్లి లక్ష్మణ్‌తో పాటు పాలకవర్గ సభ్యులు గాజుల అంజయ్య, బూత్కూరి శ్రీనివాస్, కవ్వంపల్లి మహేశ్, జినుక శ్రీనివాస్, గోలి లక్ష్మి, కందుకూరి లక్ష్మీరాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.ఎల్. గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కొత్త తిరుపతిరెడ్డి, రొడ్డ సాగర్, చిట్టిబాబు, సురేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ బోనాల్లో పాల్గొన్న ఎంపీ వంశీకృష్ణ



**పెద్దపల్లి, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సెంటినరీ కాలనీ ఎల్పీ మైన్‌లో నిర్వహించిన పన్నూరు పోచమ్మ బోనాల ఉత్సవాల్లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అమ్మవారికి మొక్కులు చెల్లించి, ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, బోనాలు తెలుగు సంస్కృతి వైభవానికి ప్రతీకగా నిలుస్తాయని, మైన్‌లలో కార్మికుల భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# ఇందారంలో సంవత్సరీకానికి హాజరైన ఎంపీ వంశీకృష్ణ

పున్నం యాదవ్ సోదరుడి చిత్రపటానికి పుష్పాంజలి



**పెద్దపల్లి, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చెన్నూరు నియోజకవర్గంలోని ఇందారం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త, ఎంపీ వంశీకృష్ణ అభిమాని పున్నం యాదవ్ సోదరుడు సంవత్సరీకానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ హాజరై చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేనేత రుణ మాఫీకి రూ.33 కోట్లు మంజూరు


GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Industries & Commerce Department– Budget Estimates 2025-2026 - Sanction of an amount of Rs.33,00,00,000/- Crores (Rupees Thirty Three Crores Only) from the BE Provision 2025-26 towards "Loan waiver to Handloom Weavers Scheme" - Administrative sanction - Accorded – Orders - Issued.

INDUSTRIES AND COMMERCE (TEXTILE) DEPARTMENT

G.O.Rt.No. 106 Dated: 01-07-2025
Read the following:-

1. From the Commissioner, H&T, Hyderabad, Lr.Rc.No.3260/2024-W, dt:29.04.2025.
2. BRO No.966, Finance (EBS.VII) Department; Dt: 23.06.2025.

-o0o-

ORDER:-

In pursuance of the BRO issued vide reference 2nd read above, Government after examination of the matter hereby accord administrative sanction for an amount Rs.33,00,00,000/- Crores (Rupees Thirty Three Crores Only) from the BE Provision 2025-26 towards "Loan waiver to Handloom Weavers Scheme" in relaxation of Quarterly Regulation Orders under the Head of Account:2851-00-103-25-11-310-312.

2. The Commissioner of Handlooms and Textiles and Apparel Export Parks, Telangana State, Hyderabad, is authorized to draw and disburse the amount sanctioned in para (1) above, to the concerned and take further action in the matter.

3. This order issues with the concurrence of Finance (EBS.VII) Department vide their U.O. Note No.3149187/71/A2/EBS.VII/2025, dated:24.06.2025.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

SHAILAJA RAMAIYER
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The Commissioner of Handlooms and Apparel Export Parks, Hyderabad.
Copy to:-
The Pay and Accounts Officer, Telangana State, Hyderabad.
The Director of Treasuries and Accounts, Telangana State, Hyderabad.
The Accountant General, Telangana State, Hyderabad.
The Finance (EBS.VII) Department, Hyderabad.
Sf/Sc (C.No.5804/Textile-2/2024).

//FORWARDED::BY ORDER//

SECTION OFFICER

**హుస్నాబాద్, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పరిశ్రమలు & వాణిజ్య శాఖ 2025-26 బడ్జెట్‌లో చేనేత నేత పథకానికి రుణ మాఫీ కోసం రూ.33 కోట్లు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో చేనేత కార్మికులకు మేలు జరుగుతుందని టీపీసీసీ వీవర్స్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాజుల భగవాన్ నేత పేర్కొన్నారు. ఈ సందర్భంగా చేనేత శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు పద్మశాలిల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల నుండి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తాం.

-ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకున్నా శాసనసభ్యులు.
-సమస్యల పరిష్కారానికి అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే తూడిమేగారెడ్డి.



**వనపర్తి జూన్ 2 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**
ప్రజల నుండి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచిస్తూ అధికారులకు సూచించారు.
ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి ఫోన్ ద్వారా తమ సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే కు వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు, సీసీ రోడ్లు, మురుగు కాలువలు, ఆర్టీసీబస్సు సౌకర్యం, హిందూ స్మశాన వాటిక స్థలం కేటాయింపు, వనపర్తి జిల్లా కేంద్రం చుట్టూ అభివృద్ధి చేసే విధంగా చర్యలు, పీర్లగుట్ట చదును, లాంటి అనేక సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసు తీసుకొచ్చారు.అందుకు ఆయన సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కార కోసం వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఒక్కరు తనను ఒక కుటుంబ సభ్యుని లాగా భావించాలని తనతో నేరుగా మాట్లాడి సమస్యలను వివరించవచ్చునని ఆయన సూచించారు.

# గుండ్లపల్లిలో ఆలయ పనుల పరిశీలన

-పంచాయతీ భవనానికి భూదానం చేసిన వంగల నర్సింహారెడ్డికి ఎమ్మెల్యే అభినందన



**మానకొండూర్, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లిలో రూ.60 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న శ్రీరంగనాయకుల స్వామి ఆలయ పనులను బుధవారం ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ పరిశీలించారు. నిర్మాణంలో మార్పులు, సూచనలు చేశారు. అదే సందర్భంగా గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రెండు గుంటల భూమిని విరాళంగా ఇచ్చిన వంగల నర్సింహారెడ్డిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. భూదాన పత్రాలను అధికారులు ఎమ్మెల్యేకు అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆవోప కరీంనగర్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే మరియు సిఏ డే నిర్వహణ

**కరీంనగర్, జూలై 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

పట్టణ అవోప ఆధ్వర్యంలో ఈ రోజు అవోప భవన్ లో డాక్టర్స్ డే మరియు చార్టెడ్ అకౌంటెంట్స్ డే వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అవోప ఉపాధ్యక్షులు శ్రీ సామ నారాయణ ,పి వి రామకృష్ణ పాల్గొని ఆవోపా సామాజిక కార్యక్రమాల పట్ల సభ్యులందరికీ తెలియజేశారు. అధ్యక్షుడు శ్రీ నలుమాసు సుదర్శనం మాట్లాడుతూ కరీంనగర్ ఆవోప ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాల నుండి ప్రజలకు సేవలందిస్తున్న సీనియర్ డాక్టర్లను మరియు చార్టెడ్ అకౌంటెంట్ లను సన్మానించడం ద్వారా వారి సామాజిక సేవను గుర్తిస్తున్నట్లు మరియు రాబోయే కాలంలో ప్రజలకు ఒక పెద్ద మెడికల్ క్యాంపు నిర్వహిస్తామని తెలిపారు ఆ తర్వాత రాష్ట్ర జిల్లా స్థాయి అధ్యక్ష మరియు కార్యదర్శులు కొమురవెల్లి వెంకటేశం అయిత ఈశ్వర్ ప్రసాద్ ఆవోపా భవన్ ట్రస్ట్ అధ్యక్షులు శ్రీ కట్కూరి సుధాకర్ గారు నేటి ప్రాధాన్యత వివరిస్తూ ఆవోపా చేపట్టిన కార్యక్రమాలను తెలియజేశారు .ఈ



కార్యక్రమంలో డాక్టర్ పబ్బా కైలాస్ ,డాక్టర్ ఎలగందల రమేష్ ,డాక్టర్ రావికంటి మురళి , డాక్టర్ సూర రామచంద్ర ,డాక్టర్ రాజూరి వెంకటేశ్వర్లు , డాక్టర్ చొక్కారపు రాము ,డాక్టర్ పైడా రవికుమార్ ,డాక్టర్ జి లక్ష్మణ మూర్తి ,మహిళా డాక్టర్లలో డాక్టర్ నీలిమ , చార్టెడ్ అకౌంటెంట్ లలో సీనియర్లైన ముక్క హరీష్ బాబు ,ఎల్లంకి రమేష్ ,చొల్లేటి రమేష్ లను కండువ,పూల బోకె మరియు మెమెంటో లతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవోప ఉపాధ్యక్షులు నలుమాచు చంద్రశేఖర్ ,విశ్వనాథుల రమేష్ , గజవాడ శ్రీనివాస్ , ట్రెజరర్ కట్కూరి చంద్రశేఖర్ ,మీడియా ఇంచార్జ్ పుల్లూరి రవీంధర్ ,శ్రీ అయిత యోగేంద్ర ప్రసాద్, శ్రీ గోగుల రాములు, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ అభివృద్ధికి రూ.100 కోట్లు విడుదల చేయండి

**-పెండింగ్ పనులపై కలెక్టర్‌కు బీజేపీ వినతిపత్రం**



**కరీంనగర్, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నగరంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల పూర్తి కోసం రూ.100 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నేతలు బుధవారం జిల్లా కలెక్టర్, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ పమేలా సత్పతికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నగరపాలక సంస్థకు ఒక్క రూపాయి నిధి కూడా ఇవ్వలేదని, అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని విమర్శించారు. గత ఆరు సంవత్సరాల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో రూ.800 కోట్లు విడుదలై స్మార్ట్ సిటీ పనులు జరిగాయని తెలిపారు. ప్రస్తుతం నగరంలో 70కి పైగా చోట్ల రోడ్లు తవ్వి వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని పేర్కొన్నారు. వెంటనే నిధులు విడుదల చేయకపోతే బీజేపీ పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**రాజవ్వ, కనుకయ్య చిత్రపటాలకు నివాళి**



**మానకొండూర్, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

బెజ్జంకి, గన్నేరువరం మండలాల్లో ఇటీవల మరణించిన కుటుంబాలను మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం పరామర్శించారు. బెజ్జంకి మండలం రెడ్డికుంటపల్లిలో కాంగ్రెస్ నాయకుడు మానాల రవి తల్లి రాజవ్వ మరణించగా, జంగపల్లిలో మాజీ సర్పంచ్ బొజ్జ కనుకయ్య మృతి చెందగా, ఎమ్మెల్యే వారి కుటుంబాలను పరామర్శించి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు పులి కృష్ణ, ముక్కిస రత్నాకర్ రెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాతాపూర్ పోస్టుమాన్‌పై చర్యలు తీసుకోండి

**పెన్షన్ కోసం పడిగాపులు కాస్తున్న వృద్ధులు, వితంతువులు**



**పెద్దకొత్తపల్లి, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

సాతాపూర్ గ్రామ పోస్టుమాన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయానికి పోస్టాఫీస్ తెరవకపోవడంతో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పెన్షన్ కోసం రోజూ పడిగాపులు పడుతున్నారని తెలిపారు. పోస్టుమాన్‌పై ఇప్పటికే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొంటూ, తగిన చర్యలు తీసుకుని గ్రామస్తుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సారాయి శేఖర్, మడేలు సారాయి, మల్లేష్, గువ్వల పెంటయ్య, అర్జున్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నలగొండ జిల్లా అభివృద్ధి పై సమీక్ష నిర్వహించిన మంత్రి లక్ష్మణ్ కుమార్



**నల్గొండ, జూలై 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఉమ్మడి నల్గొండ జిల్లాకు ఇంచార్జి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. వర్షాకాలం నేపథ్యంలో రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, కల్తీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి దరఖాస్తుల పరిష్కారం, విద్యుత్ భద్రత, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి వంటి అంశాలపై అధికారులతో సమీక్షించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు.

## మీకు అండగా నేను ఉంటా

**-ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**

**-హర్షం వ్యక్తంచేసిన బస్తీ వాసులు**




**ఎల్ బి నగర్ నియోజకవర్గ ప్రతినిధి జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

బైరామల్ గూడ చెరువు ప్రక్కన నివాసం ఉంటున్న పలువురు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 30 నుంచి 40 సంవత్సరాలుగా మేము ఇక్కడ నివాసం ఉంటున్న నేపథ్యంలో మా యొక్క నివాసాలు తీసివేయాలని అధికారులు తెలిసిన నేపథ్యంలో మేము మీ దగ్గరకు రావడం జరిగిందని అని తెలిపారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మీ నివాసాల ముందు ఇంతకుముందే బాక్స్ డ్రైన్స్ కట్టడం జరిగింది అని,ఎవరు ఎలాంటి ఆందోళనకు గురికోవొద్దు,నిర్భయంగా ఉండండి అని హామీ ఇచ్చారు.ఏ ఒక్క నివాసాలు తొలగించకుండా అధికారులతో మాట్లాడి ఎవరికి నష్టం రాకుండా చూసుకునే బాధ్యత తనదని సుధీర్ రెడ్డి తెలిపారు.దానికి బస్తివాసులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఆమనగల్లులో కిరాణా వ్యాపారికి అధికారుల వేధింపులు ?






**ఆమనగల్లు, జూలై 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

తనిఖీల పేరిట మఫ్తీలో వచ్చిన ఆబ్కారీ అధికారులు గుర్తింపు కార్డు చూపించి తనిఖీ చేయాలని కోరిన కిరాణా షాపు యజమాని... మమ్మల్నే గుర్తింపు కార్డు అడుగుతావా అంటూ ఆగ్రహించిన ఆబ్కారీ అధికారులు...ఓ సాధారణ కిరాణా దుకాణదారుడిని బెల్లం వ్యాపారం చేస్తున్నావు కేసులు నమోదు చేస్తాం అని వేదిస్తుండడంతో అని స్థానిక వ్యాపార వర్గాల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. తాజాగా చోటుచేసుకున్న ఈ ఘటనలో మద్యం, బెల్లం అమ్మకాల ఉల్లంఘనలపై తనిఖీ చేస్తూ మఫ్తీలో వచ్చిన వ్యక్తులు, తమ ఐడీ చూపించాలంటూ వ్యాపారి అడిగినందుకే “ఇంకా మాట్లాడితే కేసు పెడతాం” అంటూ స్పష్టంగా బెదిరించారు. “ఒకవేళ మామూలు పౌరుడైతే? సంఘవిద్రోహ శక్తులైతే? అధికారులని మఫ్తీలో ఎలా గుర్తించాలి?” అనే ప్రశ్నలు వ్యాపారుల్లో కలకలం రేపుతున్నాయి. వ్యాపారులు మాట్లాడుతూ ‹ ‘కేవలం తనిఖీలకు వచ్చిన అధికారులని గుర్తించలేక గుర్తింపు కార్డు చూపించాలని కోరడంతోనే వారి అహం దెబ్బతిని సదరు కిరాణా వ్యాపారిని ముప్పు తిప్పలు పెడుతున్నారని’ అని... ‘అధికరులమని చెప్పి ప్రజల కళ్ళు కప్పి నకిలీ అధికారులు సమాజంలో ఎలా చెలామణి అవుతున్నారో మనం చూస్తూనే ఉన్నాం. కేవలం ఐడి కార్డు చూపించమని అడిగితే వేధించడం సబబు కాదు‘ అన్నారు. ఇటువంటి అధికార దుర్వినియోగాలు గతంలో పట్టణంలో ఎప్పుడు చూడలేదని వేధింపులు ఆపకపోతే ఆందోళనకు దిగుతామని స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వాధికారులపై నిఘా పెంచి అక్రమంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# బిజినెస్

## రద్దీ సమయాల్లో రేట్లు పెంచుకోవచ్చు..

### క్యాబ్ సర్వీస్ సంస్థలకు కేంద్రం గుడ్ న్యూస్




ఉబర్, ఓలా వంటి ఆన్‌లైన్ క్యాబ్ సర్వీసుల సంస్థలకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రద్దీ సమయాల్లో రేట్లు పెంచుకునేందుకు అనుమతించింది. మోటారు వాహన అగ్రిగేటర్ గైడ్‌లైన్స్‌ను రోడ్డు, రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ మంగళవారం విడుదల చేసింది. ఈ కొత్త మార్గదర్శకాల ప్రకారం.. క్యాబ్ అగ్రిగేటర్లు రద్దీ సమయాల్లో బేస్ ఛార్జీ కంటే రెండు రెట్ల వరకు ధరను పెంచుకోవచ్చు. గతంలో ఇది 1.5 రెట్లుగా ఉండేది. ఇప్పుడు దాన్ని రెండు రెట్లకు పెంచారు. అలాగే విపరీతమైన రద్దీ ఉంటే సర్ ఛార్జ్‌ను 200 శాతం పెంచుకునే వీలు కల్పించింది. అయితే, మూడు కిలోమీటర్లలోపు ప్రయాణించే వారికి అదనపు ఛార్జీలు వసూలు చేయకూడదని షరతు పెటింది. అంతేకాదు డ్రైవర్ కారణం లేకుండా రైడ్‌ను రద్దు చేస్తే రూ.100కు మించకుండా లేదా పది శాతం జరిమానా (ఏది తక్కువైతే అది) విధించవచ్చు. రైడ్ వాహనాలకు స్టేట్ కంట్రోల్ సెంటర్లకు అనుసంధానించిన లొకేషన్ ట్రాకింగ్ పరికరాలు తప్పనిసరిగా ఉండాలి.

## కొత్త రూల్స్.. 84 లక్షల కారు.. కేవలం 2.5 లక్షలే!

### లబోదిబోమంటున్న లగ్జరీ కారు ఓనర్లు

లగ్జరీ కారుకు భారీ ధర ఉంటుంది. చాలా మందికి కారు కొనాలనే కల ఉంటుంది. ఏదో సాధారణ కారు కొనే వాళ్లకు కూడా కొన్ని లగ్జరీ కారు కొనాలనే కోరిక ఉంటుంది. కానీ దాని ధర చూసి వెనకడుగు వేస్తుంటారు. అయితే.. రూ.84 లక్షల కారు కేవలం రూ.2.50 లక్షలకే వస్తుందంటే ఎగిరిగత్తేస్తారు కదా. పైగా ఇదేదో ఎక్స్‌ఛేంజ్ ఆఫర్ కూడా కాదు. జస్ట్ రూ.2 లక్షల 50 వేలు ఉంటే చాలు లగ్జరీ బెంచ్ కారు కొనుకోవచ్చు. అయితే అది కొత్త కారు కాదు పాత కారు. ఇలాంటి కార్లు కొనాలని అనుకునేవాళ్లు ఈ ధర చూసి సంతోషపడుతున్నా.. అమ్మే వాళ్లు మాత్రం లబోదిబోమంటున్నారు. మరి అంత బలవంతంగా ఎందుకు అమ్ముకోవాలి అని అనుకోవచ్చు. ఎందుకంటే ఒక రూల్ అలా అమ్ముకోవాల్సిన పరిస్థితి తెచ్చింది. ఢిల్లీ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త రూల్‌తో



లక్షలు పోసి కొన్ని తమ లగ్జరీ కార్లను బలవంతంగా అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఢిల్లీ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త రూల్ ప్రకారం.. 10 ఏళ్లు దాటిన డీజిల్, 15 ఏళ్లు దాటిన పెట్రోల్ వాహనాలపై నిషేధం ఉంది. ఇలా కాలం చెల్లిన వాహనాలకు ఢిల్లీలో పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ పోయరు. సో.. వేరే దారి లేక అలాంటి వాహనాలను ఇతర రాష్ట్రాల వారికి అమ్మాల్సిన పరిస్థితి ఉంది. వాయు కాలుష్యం కారణంగా ఈ రూల్స్ తీసుకొచ్చారు. అయితే కొంతమంది తమ వాహనాలను పెద్దగా వాడక, తక్కువ కిలో మీటర్లు తిప్పి, ఇంకా మంచి కండీషన్‌లో ఉండి, మంచి లైఫ్ టైమ్ ఉండి కూడా తక్కువ రేటుకు అమ్మాల్సి వస్తుంది. ఈ రూల్స్‌పై తాజాగా కొంతమంది ఢిల్లీకి చెందిన లగ్జరీ కారు ఓనర్లు తన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రితేష్ గండోత్రా అనే వ్యక్తి సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెడుతూ.. "ఈ కార్‌ను కేర్‌ఫుల్‌గా వాడుతున్నాం.. నా కారు 8వ సంవత్సరాలు పాతది. డీజిల్ వెహికల్, కేవలం 74,000 కిలో మీటర్లు మాత్రమే తిరిగింది. కోవిడ్ సమయంలో ఇది రెండు సంవత్సరాలు కేవలం పార్కింగ్‌లోనే ఉండిపోయింది. ఇంకా 2 లక్షల కిలో మీటర్ల తిరగగల లైఫ్ టైమ్ కలిగింది ఉంది." అని తన కారు గురించి బాధను వ్యక్తం చేశాడు. వరుణ్ విజ్ అనే మరో వ్యక్తి 2015లో కొనుగోలు చేసిన తన మెర్సిడెస్-బెంజ్ ML 350 కారును చాలా తక్కువ ధరకు అమ్మవలసి వచ్చిందని వెల్లడించారు.

## మళ్లీ పెరిగిన బంగారం ధరలు..

### జులై2 బుధవారం ధరలు ఇవే..

జూన్ నెలలో క్రమంగా పడిపోతూ వచ్చిన బంగారం ధరలు నెల చివర్లో భారీ తగ్గుదలను నమోదు చేశాయి. ముఖ్యంగా 24 క్యారెట్ల బంగారం ధర 100 గ్రాములకు రూ.34,900 దాకా పడిపోవడం చూసిన పసిడి ప్రియులు సంతోషపడ్డారు. హమ్మయ్య ఎట్టకేలకు బంగారం ధరలు శాంతించాయని భావించారు. కానీ, జూన్ 23 నుంచి 30 వరకు అంటే కేవలం వారం రోజుల పాటు గోల్డ్ రేట్ దిగుతూ వచ్చింది. పసిడి ధరలో ఈ భారీ తగ్గింపు జులై ఆరంభంలోనే అమాంతంగా పెరిగింది. జులై 1న పది గ్రాముల బంగారం పై ఏకంగా రూ.1,140 మేర ధర పెరిగింది. ఆ మర్నాడు జులై 1న బంగారం, వెండి ధరలు మళ్లీ పెరుగుదల నమోదు చేసుకున్నాయి. భారతదేశంలో ఈరోజు జులై 2న 24 క్యారెట్ల



బంగారం ధర (1 గ్రాము) రూ.9,841, 22 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.9,021లు కాగా, 18 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.7,381లుగా ఉంది.

**ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి..**

- ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,560, 22 క్యారెట్ల ధర రూ.90,360 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,10,100 లుగా ఉంది.
- ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.98,410, 22 క్యారెట్ల ధర రూ.90,210 ఉంది. వెండి ధర కిలో రూ.1,10,100 గా ఉంది.
- చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.98,410 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.90,210 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,20,100 లుగా ఉంది.
- బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.98,410, 22 క్యారెట్ల ధర రూ.90,210 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,10,100 లుగా ఉంది.
- హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.98,410 ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.90,210 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,20,100 గా ఉంది.
- విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,410, 22 క్యారెట్ల ధర రూ.90,210లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,20,100 లుగా ఉంది.

## ఆసియా కప్ షెడ్యూల్ ఫిక్స్.. యూఏఈలో భారత్, పాక్ మ్యాచ్.. ఎప్పుడంటే..?

ఆసియా కప్ 2025 షెడ్యూల్‌పై క్రికెట్ అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, ఈ ప్రతిష్టాత్మక టోర్నీ సెప్టెంబర్ 5న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (UAE)లో ప్రారంభం కానుంది. ఈసారి టీ20 ఫార్మాట్‌లో జరగనున్న ఈ టోర్నీలో చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్తాన్ మధ్య హై-వొల్టేజ్ మ్యాచ్ సెప్టెంబర్ 7న జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గత కొద్దికాలంగా భారత్, పాకిస్తాన్ మధ్య రాజకీయ ఉద్రిక్తతలు కారణంగా దాయాదుల మధ్య క్రికెట్ మ్యాచ్‌లపై సందిగ్ధత నెలకొంది. అయితే, ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ (ACC) ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తోంది. నివేదికల ప్రకారం, టోర్నమెంట్ నిర్వహణకు సంబంధించిన తుది నిర్ణయం, పూర్తి షెడ్యూల్‌ను జులై మొదటి వారంలో ఏసీసీ ప్రకటించే అవకాశం ఉంది. ఈ ఏడాది ఆసియా కప్‌నకు భారత్ అధికారిక ఆతిథ్యం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, ఇరు దేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా యూఏఈని తటస్థ వేదికగా ఎంచుకున్నట్లు సమాచారం. ఇదివరకు కూడా భారత్ లేదా పాకిస్తాన్




ఆసియా కప్‌నకు ఆతిథ్యం ఇచ్చిన సందర్భాల్లో, ఇరు జట్ల మ్యాచ్‌లు తటస్థ వేదికలపై జరిగాయి. ఆసియా కప్ 2025లో భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, యూఏఈ సహా మొత్తం ఆరు జట్లు పాల్గొననున్నాయి. ఈ టోర్నమెంట్ గ్రూప్ స్టేజ్, సూపర్ ఫోర్స్ ఫార్మాట్‌లో జరుగుతుందని అంచనా వేస్తున్నారు. దీనివల్ల అభిమానులకు కనీసం రెండుసార్లు భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌లను చూసే అవకాశం లభిస్తుంది. రెండోసారి సెప్టెంబర్ 14న ఇరు జట్లు తలపడే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్తాన్ సంబంధాలు మరింత దిగజారాయి. దీనితో ఆసియా కప్ నిర్వహణపై సందేహాలు తలెత్తాయి. అయితే, ఇటీవల ఐసీసీ విడుదల చేసిన మహిళల వన్డే, టీ20 ప్రపంచ కప్ షెడ్యూల్‌లలో భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌లను చేర్చడం గమనార్హం. ఇది ఇరు దేశాల మధ్య క్రికెట్ సంబంధాలు అంతర్జాతీయ టోర్నీల్లో కొనసాగుతాయనడానికి సంకేతం. మొత్తంమీద, క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌తో పాటు ఆసియా కప్ 2025 షెడ్యూల్ అధికారిక ప్రకటన కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

## వామ్మో.. ఆయన చాలా డేంజరస్ ప్లేయర్..

ఇంగ్లాండ్ టెస్ట్ క్రికెట్ జట్టు కెప్టెన్ బెన్ స్టోక్స్ భారత వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్‌పై ప్రశంసలు కురిపించాడు. పంత్ చాలా ప్రమాదకరమైన ఆటగాడని, అతను బ్యాటింగ్ చేస్తుంటే చూడటం తనకు చాలా ఆనందంగా ఉంటుందని స్టోక్స్ పేర్కొన్నాడు."రిషబ్ పంత్ చాలా ప్రమాదకరమైన ఆటగాడు. అతను బ్యాటింగ్ చేస్తుంటే నిజంగా చూడటం చాలా ఆనందంగా ఉంటుంది," అని స్టోక్స్ అన్నాడు. పంత్ తనదైన శైలిలో ఆడే తీరు, ముఖ్యంగా టెస్ట్ క్రికెట్‌లో అతను చూపే దూకుడు స్టోక్స్‌ను ఆకట్టుకున్నాయి. గతంలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌లపై పంత్ ఆడిన మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌లు, అతని దూకుడైన ఆటతీరును స్టోక్స్ ఉదహరించాడు. రిషబ్ పంత్, తన అనూహ్యమైన షాట్లతో, ఏ బౌలర్‌నైనా ఇబ్బంది పెట్టగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాడు. అతను




బంతిని అంచనా వేయడంలో, వినూత్నమైన షాట్లను ఆడటంలో దిట్ట. టెస్ట్ క్రికెట్‌లో కూడా టీ20 తరహాలో బ్యాటింగ్ చేసే అతని శైలి, ప్రత్యర్థి జట్లకు పెద్ద సవాలుగా నిలుస్తుంది. ప్రమాదకరమైన ఆటగాడిగా పంత్‌ను అభివర్ణించడం ద్వారా, స్టోక్స్ అతని సామర్థ్యాన్ని, ప్రత్యర్థిపై అతను కలిగించే ప్రభావాన్ని అంగీకరించినట్లయింది. పంత్ కేవలం హిట్టింగ్ సామర్థ్యం మాత్రమే కాదు, ఒత్తిడిలో కూడా అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడగల మానసిక దృఢత్వం కూడా ఉందని స్టోక్స్ వ్యాఖ్యలు పరోక్షంగా సూచిస్తున్నాయి. మొత్తానికి, క్రికెట్ అభిమానులతో పాటు, ప్రత్యర్థి ఆటగాళ్లను కూడా అలరించే ఆటగాడిగా పంత్ నిరూపించుకున్నాడని బెన్ స్టోక్స్ మాటలు తేటతెల్లం చేస్తున్నాయి. అయితే, తొలి టెస్ట్‌లో ఓడిన భారత్.. రెండో టెస్ట్‌లో విజయం సాధించాలని కోరుకుంటోంది. విశేషమేంటంటే, భారత జట్టు 5 సెంచరీలు చేసినా ఓడిపోయి చెత్త రికార్డులో చేరింది.

# స్పోర్ట్స్

## అతను నన్ను నాశనం చేయలేడు.. ఎందుకంటే..

### మహ్మద్ షమీ మొదటి భార్య హసిన్




కలకత్తా హైకోర్టు తనకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంపై క్రికెటర్ మహ్మద్ షమీ మొదటి భార్య హసిన్ జహాన్ హర్షం వ్యక్తంచేశారు. మన దేశంలో న్యాయం, ధర్మం ఇంకా బతికే ఉన్నాయని, అందుకు ఆ భగవంతుడికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని ఆమె అన్నారు. ఎవరి బాధ్యతలు వాళ్లు నిర్వహించాలనే విషయాన్ని కోర్టు తీర్పు స్పష్టంచేసిందని చెప్పారు. మనం ఎవరితోనైనా సంబంధం పెట్టుకునేటప్పుడు అతను మంచివాడు కాదని, మోసగాడని, నీ భవిష్యత్తుతో ఆడుకుంటాడని అతడు ముఖంపై రాసి ఉండదని, అందుకే చాలామందిలాగే తాను కూడా బాధితురాలిని అయ్యానని హసిన్ జహాన్ అన్నారు. పెళ్లికి ముందు తాను మోడల్‌గా చేసేదాన్నని, కానీ పెళ్లి తర్వాత షమీ బలవంతంగా తనను తన వృత్తి నుంచి మాన్పించాడని ఆమె చెప్పారు. తనను వంటింటికే పరిమితం చేశాడని తెలిపారు. తాను షమీని ఎంతగానో ప్రేమించానని, ఈ విషయాన్ని తాను సంతోషంగా ఒప్పుకుంటానని హసిన్ జహాన్ చెప్పారు. కానీ అతను తనను, తన కుమార్తెను వదిలేశాడని, ఇప్పుడు నాకు నేను సొంతంగా సంపాదించుకునే పరిస్థితి లేదని, అందుకే తాము కోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని తెలిపారు. మహమ్మద్ షమీ తనను నాశనం చేయలేదని, ఎందుకంటే తాను న్యాయ మార్గంలో ఉంటే అతను అన్యాయ మార్గంలో ఉన్నాడని అన్నారు. కాగా షమీపై హిసిన్ కలకత్తా హైకోర్టులో మెయింటెనెన్స్ కేసు వేశారు. దాంతో కలకత్తా హైకోర్టు.. హిసిన్‌కు, ఆమె కుమార్తెకు మెయింటెనెన్స్ కోసం నెలకు రూ.4 లక్షలు చెల్లించాలని షమీని ఆదేశిస్తూ ఇవాళ తీర్పు చెప్పింది.